
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 19 | జనవరి | 2025 ◆ పేజీలు : 6



## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ ఫలాలు

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు
ఈ పథకాలు విడతల వారీగా కొనసాగుతాయి
ఇది నిరంతర ప్రక్రియ కార్యక్రమం
ఎవరు అధైర్యపడవద్దు
ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మవద్దు
మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

*జగిత్యాల బ్యూరో, జనవరి 18, ప్రజాజ్యోతి:*

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, జౌళి, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శని వారం హైదరాబాద్ నుండి నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై

మిగతా 2 లో...



## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ ఫలాలు
కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి
జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో, జనవరి 18, ప్రజా జ్యోతి:*

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 18 లక్షల రూపాయల విలువగల చెక్కులను ,108 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా మంజూరైన 1 కోటి 81 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల పట్టణం లో పొన్నాల గార్డెన్స్ లో శనివారం అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులను రుణ విముక్తి చేయటానికి తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా 21 వేల కోట్ల రుణ మాఫీ అమలు చేయటం జరిగింది. రైతు భరోసా త్వరలో పంపిణీ చేస్తాం.. అర్హులైన లబ్ధిదారులకు అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తాం. ప్రజలు ప్రభుత్వ అభివృద్ధి,

మిగతా 2 లో...

## క్రీడలు జీవన విధానంలో భాగం కావాలి

- శ్రీపాద కప్ గెలిచిన మంథని అల్ రహీం జట్టు
- నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సహిస్తాం
- శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు



2 లో...





## భవిష్యత్ తరాలకు సాంప్రదాయాలను అందించడం గొప్ప విషయం

- సి.ఎన్.సి.ఓ.ఎ. లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా బొమ్మల కొలువు వేడుకలు

*రామగిరి, జనవరి 18 (ప్రజాజ్యోతి):*

భవిష్యత్ తరాలకు సాంప్రదాయాలను అందించడం గొప్ప విషయమని సునీత వెంకటేశ్వరరెడ్డి అన్నారు. రామగుండం-3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సి.ఎన్.సి.ఓ.ఏ. క్లబ్ లో రామగుండం-3 ఏరియా సేవా, లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అలివేణి సుధాకర రావు, విజయలక్ష్మీ వెంకటేశ్వర్ల అధ్యక్షతన బొమ్మల కొలువు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, పర్స నల్ జి.వెంకటేశ్వర రెడ్డి సతీమణి సునీత వెంకటేశ్వర రెడ్డి హాజరయ్యారు. వేడుకలలో భాగంగా ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల సాంప్రదాయంగా నిర్వహించే ఈ బొమ్మల కొలువు వేడుకలు ఇప్పటికీ ఏ మాత్రం వన్నె తగ్గకుండా మహిళ లందరూ ఉత్సాహంగా నిర్వహించుకోవడం చాలా సంతోషమని అన్నారు. ఇది మన పూర్వీకులు ఇచ్చినటువంటి గొప్ప సాంప్రదాయమని, దీనిని భవిష్యత్ తరాల వారికి కూడా అందజేయడం మనందరి బాధ్యత అని అన్నారు. తద్వారా సంస్కృతి,

మిగతా 2 లో...

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ ఫలాలు



(మొదటి పేజీ తరువాయి... )

రాష్ట్రమంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంతి కుమారిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి పథకాలు అందచేయు కార్యక్రమం కొనసాగుతూనే వుంటుందని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాభితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కుల, సామాజిక, ఆర్థిక సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వీటిల్లో ఎవరైనా పేర్లు రాని వారుంటే ఈ నెల 21వ తేది నుండి జరిగే గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రులు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేస్తామని, ఇప్పుడు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైన అందరికి రేషన్ కార్డులు అందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత జగిత్యాల ఆర్డీవో మధుసూదన్. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి... )

సంక్షేమ పథకాల అమలు లో ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండేలా జగిత్యాల ప్రాంత, నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తాను. అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు దశల వారీగా మంజూరు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, ఎమ్మార్వోలు శ్రీనివాస్, రామ్మోహన్, మాజీ ఏఎంసీ చైర్మన్లు కొలుగురి దామోదర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి, నాయకులు సురేందర్ రావు, బాల ముకుందం, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు సాంప్రదాయాలను అందించడం గొప్ప విషయం

(మొదటి పేజీ తరువాయి... )

సాంప్రదాయాలు చిరకాలం వర్ధిల్లుతాయని అన్నారు. ప్రస్తుత జీవన శైలిని దృష్టిలో ఉంచుకుని, ఇలాంటి సంప్రదాయాలను కొనసాగించడం ద్వారా ముందు తరాల వారు సన్మార్గంలో నడుస్తారన్నారు. ఇలాంటి వేడుకల్లో పాల్గొనేందుకు పిల్లలను, తోటి మహిళలను ప్రోత్సహించాలన్నారు. ఈ వేడుకలలో భాగంగా ఎంతో ఉత్సాహంగా పాల్గొని, వివిధ రకాల బొమ్మలను చక్కగా అలంకరించిన మహిళలందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ సంవత్సరం వేడుకలలో ప్రత్యేకంగా ప్రకృతి సోయగాల నడుమ కొలువైన ఏడుకొండల వెంకన్న నేపథ్యంతో చేసిన అలంకరణ అందరినీ ఆకట్టుకుందన్నారు. ఇదే ఉత్సాహంతో మున్ముందు మరిన్ని వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. బొమ్మల కొలువులో భాగంగా గోదా కల్యాణం ఘట్టం, ఆదివరాహ స్వామి, లక్ష్మీనరసింహా స్వామి, వినాయకుడు, కృష్ణుడు, తదితర దేవీ దేవతల విగ్రహాలు మరియు ఇతర అలంకరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా క్లబ్ పరిసరాలలో వేసిన రంగవల్లులు, పల్లె ప్రజల జీవన



విధానాన్ని తెలియజేసే వివిధ ఏర్పాట్లు ఆవరణకు అందాన్ని తెచ్చిపెట్టాయి. పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణులను కాపాడటం లాంటి అంశాలతో ఏర్పాటు చేసిన బొమ్మలు అవగాహన కల్పించేలా ఉన్నాయి. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో లేడీస్ క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1,2 ఏరియాల సేవా అధ్యక్షురాల్లు అనిత లలిత్ కుమార్, వనజా వెంకటయ్య, లలితా గుప్త, లేడీస్ క్లబ్ కార్యదర్శి సి. హెచ్. గీతారాణి, సంయుక్త కార్యదర్శి హరిణి, కోశాధికారి ప్రసూన, కమిటీ సభ్యులు లావణ్య, నిఖిత , కోమలి లతో పాటు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించిన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి



**ముస్తాబాద్ జనవరి 18(ప్రజాజ్యోతి )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి ఈజీఎస్ ద్వారా మూడు కోట్ల నిధులు రాగా ఆయా గ్రామాల్లో పనులను సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కే కే మహేందర్ రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. ముస్తాబాద్, బందనకల్, చీకొడు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రారంభం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. బందనకల్ రూ.44 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, అంగన్వాడీ కేంద్రాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం చీకోడు గ్రామంలో సిసి రోడ్లకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు శీల ప్రశాంత్, ఎన్ ఎస్ యు ఐ సిరిసిల్ల నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను, జిల్లా నాయకులు కొండం రాజిరెడ్డి ప్యాక్స్ డైరెక్టర్ కొండల్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్, తుపాకుల శ్రీనివాస్ ఏఎంసీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇంటి ఇంటి సర్వే

### ఎంపీడీఓ పుల్లయ్య



**జమ్మికుంట, జనవరి 18, (ప్రజాజ్యోతి ):**

ఇందిరమ్మ గృహ నిర్మాణ ఎంపిక, పంపిణీలో భాగంగా మొదటి విడతలో సొంత స్థలం ఉండి పథకానికి అర్హులైన వారిని గుర్తించేందుకు ఇల్లందకుంట ఎంపీడీఓ పుల్లయ్య మండలంలోని పలు గ్రామాలలో పరిశీలించారు.. శనివారం చిన్నకోమటిపల్లి, మల్లన్నపల్లి, రాచపల్లి, కనగర్తి గ్రామాల్లో ప్రజా పాలన దరఖాస్తుల్లో భాగంగా ఇందిరమ్మ గృహ నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారందరి ఇళ్లకు వెళ్లి ఇందిరమ్మ ఇళ్ల యాప్లో నమోదు చేశారు. ఈ యాప్ ద్వారా ప్రతి దరఖాస్తును అన్ని కోణాల్లో పరిశీలించారు.. ఈ సందర్భంగా ఎంపీడీఓ పుల్లయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వేలో ఇందిరమ్మ ఇంటికి అర్హులేనని తేలినప్పటికీ.. సమగ్ర కుటుంబ సర్వేలో ఆదాయ పన్ను చెల్లిస్తున్నట్లు, ఇతర ప్రాంతంలో ఇల్లు, కారు ఉన్నట్లు వెల్లడైతే సదరు దరఖాస్తును పక్కన పెట్టేస్తామని, మొదటి విడతలో సొంత జాగా ఉండి నిరుపేదలైన వారికే ఇళ్లను మంజూరు చేస్తామని ఎంపిక కోసం గ్రామాల్లో సభ నిర్వహించి తుది జాబితా తయారు చేస్తామని తెలిపారు..

## క్రీడలు జీవన విధానంలో భాగం కావాలి

**రామగిరి, జనవరి 18 (ప్రజాజ్యోతి ):**

క్రీడలు ప్రతి ఒక్కరికి తమ తమ జీవన విధానంలో భాగంగా చేర్చుకోవాలని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ. శ్రీను బాబు అన్నారు. సెంటినరికాలనీ రాణీ రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో శనివారం జరిగిన మంథని డివిజన్ స్థాయి శ్రీపాద కప్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఉత్కంఠభరింతంగా సాగినా పోటీలో క్రీడాకారులు నువ్వా, నేనా అన్నట్లుగా తలబడ్డారు. మంథని అల్ రహీం జట్టు బోయిన్ పేట్ 11 ముదిరాజ్ జట్టు పై 50 పరుగుల తేడాతో గెలిచింది. రామగిరి మండల కాంగ్రెస్ నేత లా ఆధ్వర్యంలో అజాతశత్రువు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభావతి శ్రీపాదరావు స్మారకార్థం మంథని డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నీ జీ. అంజి, రఘుపతి కార్యనిర్వాహణలో నిర్వహించారు. కాగ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు హాజరైన శ్రీనుబాబు టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. టాస్ గెలిచి బాటింగ్ ఎంచుకున్న అల్ రహీం టీం 12 ఓవర్లలో 96 పరుగులు చేయగా తదుపరి బాటింగ్ చేసిన బోయిన్ పేట్ శివ టీమ్ 46 పరుగుల వద్ద ఓవర్లు ముగిసే సరికి 50 పరుగుల తేడాతో ఓడిపోయింది. మాజీ ఎంపీపీ ఆరెల్లి. దేవక్క కొమురయ్య గౌడ్ చే సహకారంతో 30వేల16 రూపాయలను, 1 మొదటి బహుమతి విజేతలు గా నిలిచిన అల్ రహీం టీం కి, మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి సహకారం తో రూ. 15,016 రన్నర్ ఆఫ్ రెండవ బహుమతిగా బోయిన్పల్లి 11 ముదిరాజ్ జట్టులకు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు అందజేశారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ కన్నవారికి పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని శ్రీను బాబు అన్నారు. క్రీడల్లో గెలపోటములు సహజమని



అన్నారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని క్రీడలు నిర్వహించడం జరుగుతుందని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడమే కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట చెంద్రయ్య, ఆరెల్లి కొమురయ్య గౌడ్, బర్ల శ్రీను, మోత్కూరు అవినాష్ గౌడ్, కాటం సత్యం, ముస్త్యాల శ్రీనివాస్, కొరకొప్పుల తులసి రామ్ గౌడ్, కోట రవీందర్ రెడ్డి, కొప్పులు గణపతి, దాసరి శివ, తీగల సమ్మయ్య, బంకు మల్లేష్, బోగి సంజీవ్, మట్ట రాజ కుమార్, గాజు రఘుపతి, అంజి, తది తరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి చేయూత



**రామగిరి, జనవరి 18 (ప్రజాజ్యోతి ):**

కుటుంబ పెద్ద చనిపోయి, దిన స్థితిలో ఉన్న పేద కుటుంబానికి సింగరేణి కార్మికులు చేయూతనందించారు. కల్వచర్ల గ్రామానికి చెందిన చంద్రశేఖర నరేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. వీరి కుటుంబ పరిస్థితిని లయన్స్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్, మాజి జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి సింగరేణి కార్మికులు ఎంపటి శశి కుమార్, మేకల మారుతి లకు వివరించగా వారు తమ మిత్రబృందంతో కలిసి రూ. 7 వేల విలువ గల నిత్యవసర వస్తువులను, ఆలాగే నడెం చందన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా, పిల్లల దుస్తులు కోసం రూ. 2వేల ఆర్థిక సహాయం కుటుంబానికి అందజేసినట్లు గంట వెంకటరమణారెడ్డి తెలిపారు. విషయం చెప్పగానే స్పందించిన ఓసిపి-టు రిలే ఏ సంబంధించిన సింగరేణి కార్మికులకు లయన్స్ క్లబ్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చేసిన ఈ సహాయం ఆ కుటుంబానికి ఎంతో ఆసరా అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, బిరం సంజీవ్, మద్రి సంతోష్, పిడుగు సురేష్, దోమ రమేష్ , ఇందురి భాస్కర్ రావు, అనవెన శ్రీనివాస్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో నిత్యం కొనసాగుతున్న జాతీయ గీతాలాపన

★ జాతీయ గీతాలాపన వలన ప్రజల్లో చైతన్యం వచ్చి దేశభక్తి ప్రతి ఒక్కరిలో పెంపొందుతుంది

★ జగిత్యాల కేంద్రంలో టవర్ సర్కిల్ వద్ద ఆనాటి డీఎస్పీ వెంకటరమణ గాంధీ జయంతి సందర్భంగా జాతీయ గీతాలపన ఏర్పాటు చేయడం జరిగింది.

★ ఇలా ప్రతి జిల్లాలో ప్రతి పల్లెలో కొనసాగాలని కోరుకుంటున్నా ప్రజలు



**జగిత్యాల టౌన్ జనవరి 18 ప్రజాజ్యోతి:**

జగిత్యాలలో నిత్యం ఉదయం 9 గంటలకు ముందుగా పుణ్యభూమి నాదేశం నమో నమామి అనుకుంటూ ప్రజల్లో చైతన్యం నింపుకుంటూ దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులోయి అని దేశ గౌరవాన్ని పెంచుకుంటూ యావర్ జగిత్యాలలో పలు కుడలలో మైకులు పెట్టి తెలియజేయడం జరుగుతుంది. ఈ జాతీయ గీతాలపనను అక్టోబర్ 2 ,2018 నా ఆనాటి డి.ఎస్.పి వెంకటరమణ, జనగణమన సభ్యులు జెండా ఆవిష్కరించి అందరూ మహనీయులు వారి ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించి బ్రిటిష్ వారి నుండి మనకు స్వాతంత్రాన్ని ఇచ్చిన మహనీయులను గుర్తు చేసుకోవడం మరియు జాతీయ గీతాన్ని గౌరవించుకోవడం గొప్ప విషయమని తెలియజేశారు. జగిత్యాలలో ఈనాటి నుండి నిత్య జనగణమన ఉదయం 9 గంటలకు ఒక్క 50 సెకండ్లు దేశం కోసం కేటాయించమంటూ చెప్పి జెండా ఆవిష్కరణ చేశారు. అప్పటినుండి ప్రజలు ఎంతటి బిజీలైఫ్ లో అయినా ఉదయం 9 గంటలకు జెండాను మధ్యలో పెట్టి ఎక్కడి వారు అక్కడనే ఆగుకుంటూ జెండాకు సెల్యూట్ చేస్తూ జనగణమన పాడడం జరుగుతుంది. ఇలా చేయడం వలన ప్రజలలో దేశం పైన ఎంతో నైపుణ్యం పెరిగి భారతీయ భావం పెంపొద్దుతుది.

## గోపులాపూర్ లో సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం

– ఎస్ఐ శ్రీధర్ రెడ్డి



**ధర్మపురి (జనవరి 18) ప్రజా జ్యోతి:**

రోడ్డు భద్రతా మాసం సందర్భంగా శనివారం రోజు బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి గోపులాపూర్ గ్రామం లో రోడ్డు భద్రత విషయంలో అవగాహన సెదస్సు నిర్వహించడం జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నందు సిసి కెమెరాలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బలుమూరి రామారావు, కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి అమీర్, శంకరయ్య, మదన్, సనత్ తోపాటు గ్రామస్తులు మరియు గ్రామ వీపీఓ హెడ్ కానిస్టేబుల్ పులి రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి దేవాలయంలో, చర్చిలో, మసీదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన నూతనంగా నియమితులైన రోడ్డు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్



**జగిత్యాల టౌన్, జనవరి 18, (ప్రజా జ్యోతి)**

రోడ్డు భవనల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ గా నూతనంగా నియమితులైన కిషన్ రావు గారు గౌరవ జగిత్యాల ఎమ్మెల్యే గారిని కలిసి పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## ఆర్.సి బీరులో రబ్బర్

**జగిత్యాల జనవరి 18 ప్రజా జ్యోతి:**




జగిత్యాల అర్బన్ మండలంలోని ధరూర్ గ్రామంలోని వెంకట సాయి వైన్స్ లో శనివారం రోజున మధ్యాహ్నం సమయం లో పలువురు యువకులు కలిసి వెంకట సాయి వైన్స్ లో ఆర్.సి బీర్లను కొనుగోలు చేసుకొని వెళ్లి తాగుదామని చూడగా ఆర్.సి బీరులో రబ్బర్ రావడాన్ని గమనించిన యువకులు తిరిగి వెంకట సాయి వైన్స్ కి వచ్చి నిర్వాహకులను ప్రశ్నించగా నిర్వాహకులు పొంతనలేని సమాధానం ఇస్తూ మీకు కావాలంటే బీర్ కు బీర్ కు ఇస్తానని బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతూ యువకులను మీకు ఇష్టం ఉన్నచోట చెప్పుకోండి అని సమాధానం ఇచ్చారు.

## పుష్య బహుళ పంచమి సందర్భంగా నరసింహుని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు



**ధర్మపురి (జనవరి 18) ప్రజా జ్యోతి:**



శనివారం రోజు పుష్య బహుళ పంచమి సందర్భంగా జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రం లో అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారిని అలాగే అనుబంధ దేవాలయం లలో గల స్వామివార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

# దివ్యాంగుల ఉపాది , పునరావాస పథకం

**జగిత్యాల బ్యూరో జనవరి 18 ప్రజాజ్యోతి:**



దివ్యాంగులు ఆర్థిక స్వాలంబన పొంది ఇతరుల వాటి సాదారణ జీవనం గడపడానికి వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు సేవా వ్యాపారములను స్థాపించుకొని జీవనోపాది పొందాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగులు ఉపాధి మరియు పునరావాస పథకం ప్రవేశ పెట్టబడింది. ఈ పథకం క్రింద బ్యాంకు లింకేజి లేకుండా నేరుగా రూపాయలు రూ.50,000/– సబ్సిడీ బ్యాంకు లింకేజి ద్వారా లక్ష రూపాయలు యూనిట్ కి 80,000/– వేల రూపాయలు సబ్సిడీ, 02 లక్షల రూపాయలు యూనిట్ కి 1,40,000 /– రూపాయలు సబ్సిడీ,03 లక్షల రూపాయలు యూనిట్ కి 1,80,000/– రూపాయలు సబ్సిడీ అందుబాటులో ఉన్నాయి. 2024–25 ఆర్థిక సంవత్సరమునకు ఈ పథకం కింద మన జిల్లాకు 26 యూనిట్ల ద్వారా 15.5 లక్షల సబ్సిడీ మంజూరు చేయడం జరిగినది. 2024–25 సంవత్సరమునకు లబ్దిదారుల ఎంపిక ఆన్లైన్ ద్వారా జరుగుతున్నది. అర్హులైన దివ్యాంగులు ఈ పథకం కింద లబ్ది పొందడానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరకాస్తు చేసుకునే దివ్యాంగులు ఈ యొక్క వెబ్ సైట్ ఈనెల 23 నుండి వచ్చే నెల 8 వరకు అందుబాటులోకి వస్తుంది. దరఖాస్తు చేసుకొనే చివరి తేది: 08-02-2025. ఇట్టి విషయాన్ని దివ్యంగా సోదరులు గమనించగలరు.

ఈ పథకం కింద అర్హులు:

కనీస దివ్యంగత్వం 40 శాతం పైన ఉండాలి

21 నుండి 55 సంవత్సరాల వయస్సులోబడి ఉండాలి ఆదాయ పరిమితి 1.5 లక్షలకు గ్రామీణ ప్రాంతాలలో, 2 లక్షలు పట్టాన ప్రాంతాలలో గత 5 సంవత్సరాలలో ఈ పథకం కింద లబ్ది పొందకుండా ఉండాలి..కుటుంబాన్ని యూనిట్ గా తీసుకుంటారు

సాంకేతిక పరిపక్వత కలిగి ఉన్న దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. క్రింద పేర్కొన్న దృవీకరణ పత్రాలు ఆన్లైన్ అప్లోడ్ చేయాలి:. సదరం సర్టిఫికేట్ ఆదార్ కార్డు ఇటీవల తీసుకున్న ఆదాయ దృవీకరణ పత్రం నివాస దృవీకరణ పత్రం .వయస్సు నిర్ధారణ పత్రం కుల దృవీకరణ పత్రం విద్యార్హతలు పాస్ పోర్ట్ సైజు ఫోటో

జగిత్యాల జిల్లాలోని దివ్యాంగులు పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**కొడిమ్యాల, జనవరి 18, (ప్రజాజ్యోతి):**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామారావు 29వ వర్ధంతిని మండల కేంద్రంలోని అంగడి బజార్ లో తెలంగాణ టిడిపి కొడిమ్యాల మండల అధ్యక్షుడు గుర్రం నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టిడిపి బీసీ సెల్ రాష్ట్ర సెక్రటరీ గజ్జెల కరుణా చారి, దీకొండ గణేష్, గుర్రం మల్లేశం గౌడ్, మచ్చ బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ అండ్ బి ఎస్ సి కిషన్ రావు

**జగిత్యాల బ్యూరో జనవరి 18 ప్రజాజ్యోతి:**

జగిత్యాల జిల్లా కేంద్రం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో శనివారం రోడ్లు భవనాల శాఖ సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ కిషన్ రావు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు



## ముఖ్యమంత్రిని కలిసిన కొడిమ్యాల వాసి





*కొడిమ్యాల,జనవరి 18,(ప్రజాజ్యోతి):*

సింగపూర్‌పర్యటనకువెళ్లినతెలంగాణముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మండల కేంద్రానికి చెందిన బైరి రవి తెలుగు సమాజం టీంతో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించటం జరిగింది.ఈకార్యక్రమంలోతెలుగుసమాజం ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి, మల్లిక్, అనిల్,సుప్రియ లావణ్య స్వరూప,నందు,రాపోల్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి



*ధర్మపురి (జనవరి 18)ప్రజా జ్యోతి:*

శనివారం రోజున ధర్మపురి నియోజక వర్గ కేంద్రంలోని నంది కూడలిలో మాజీ ముఖ్యమంత్రివిశ్వ విఖ్యాత నట సార్వభౌమనట రత్నడాక్టర్ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పెద్దపల్లి పార్లమెంట్ అడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ వుప్పుల రామకిష్టయ్య ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలతోఅలంకరించిటెంకాయకొట్టిశ్రద్ధాంజలిఘటించిఅరటిపండ్లు పంచి కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తీర్మాందాస్ శ్రీనివాస్,గుండారపు రాజశేఖర్,వొజ్జల పుల్లయ్య శాస్త్రి, గంగన్న,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కీ.శే.నందమూరి తారక రామారావు వర్ధంతి



*జగిత్యాల రూరల్, జనవరి18, (ప్రజాజ్యోతి)*

జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ ప్రాంతంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలను తెలుగుదేశం పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు.... మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చేసిన సేవలను వివరిస్తూ ఒక ఆదర్శ ప్రాయంగా నిలుస్తుంది అని కొనియాడారుతెలుగుదేశం నాయకులు మాట్లాడుతూతెలుగు వారికి చిరస్మరణీయుడునీరు పేదలకు ప్రాత:స్మరణీయుడుతెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడుదేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు....సినీ రాజకీయ రంగాలలో విశ్వవిఖ్యాతుడు..కీ. శే. నందమూరి తారకరామారావు వర్ధంతిసందర్భంగాఆమహనీయచరితునికినివాళిఅర్పిస్తోంది అని అన్నారు ఈ కార్యక్రమంలోజగిత్యాల తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో (ప్రజాజ్యోతి):*





కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా ఫోటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ ప్రధానకార్యదర్శిసిరిరవి,కోశాధికారి మాధవరెడ్డి ,కుటుంబ భరోసా ఇన్చార్జి నాగరాజ్ ,రాష్ట్రసలహాదారులు కేదార్ రెడ్డి జగిత్యాల జిల్లా రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైనా జగిత్యాల ఎమ్మెల్యే డా!!సంజయ్ కుమార్ , ★మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్ నూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ముందుగా రాష్ట్రంలో చనిపోయిన ఫోటోగ్రాఫర్ల ఆత్మకు శాంతి చేకూరాలని అతిధులు సభ్యులందరూ వారికిశ్రద్ధాంజలిఅర్పించిఅనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు జగిత్యాల పట్టణానికి చెందిన తుర్పాటి శంకర్ ఇటీవల మరణించగా ఫోటోగ్రఫి కుటుంబభరోసాపథకంలో భాగంగా రాష్ట్ర అసోసియేషన్ తరపున వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా 1లక్ష 60వెల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులుహుస్సేన్‌సార్ మాట్లాడుతూ కార్పొరేట్ యువతరం ఫోటోగ్రాఫర్లను తట్టుకోవాలంటే ఫోటోగ్రాఫర్లు అందరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు నేర్చుకోవాలని సోషల్ మీడియాలో చెరుకుగా ఉండాలని తద్వారా తమ యొక్క వ్యాపారాన్ని సోషల్ మీడియా ద్వారా వినియోగదారులకు చేరువ కావాలని సూచించారు,అలాగే జగిత్యాల జిల్లా భవనం కోసం స్థలం కేటాయించాలని,ప్రభుత్వం నుంచి సబ్సిడీ రుణాలను అందించాలని,ఫోటోగ్రఫీ వస్తువులపైన విడిస్తున్న 18% జీఎస్టీ నుంచి మినహాయించాలని ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఎంఎల్ఏ గారిని కోరడం జరిగినది. అనంతరం గౌరవ ఎంఎల్ఏ సంజయ్ కుమార్ సమక్షంలో రాష్ట్ర అధ్యక్షులు హుస్సేయిన్ చేతుల మీదుగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం చేయించి ఘనంగా సత్కరించడం జరిగినది. మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ కాలంలో ఫోటోగ్రాఫర్ అనే వారు లేక పోతే ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదని వారు తెలియజేశారు మరియు 10–10 రూపాయల సహాయంతో కొనసాగుతున్న కుటుంబ భరోసా పథకం గొప్పతనం గురించి కొనియాడడం జరిగినది.అనంతం ఎంఎల్ఏ మాట్లాడుతూ కుటుంబ భరోసా చెక్కు చనిపోయిన ఫోటోగ్రాఫర్ కుటుంబ సభ్యులకు నా చేతుల మీదుగా ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని వారు సంతోషం వ్యక్తపరిచారు.అత్యవసర పరిస్థితులలో తన హాస్పిటల్ కి చికిత్స కోసం వచ్చిన ఫోటోగ్రాఫర్స్ కి రాయితీ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగినది. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి ని,రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి ని రాష్ట్రముఖ్య సలహాదారు కేదార్ రెడ్డి ని,రాష్ట్ర కుటుంబ భరోసా ఇంచార్జి నాగరాజు ని. వరంగల్ మరియు కరీంనగర్ కుటుంబ బరోసా ఇంఛార్జి సూరిబాబు ని స్థానిక జిల్లా నాయకులు ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలోరాష్ట్ర ఉపాధ్యక్షులు కస్తూరి రాకేష్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వేముల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్,ప్రధాన కార్యదర్శి గొడ్డండ్ల శ్రీనివాస్,కోశాధికారి అంగరీ వంశీ కృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు సిరిపురం శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

### అరకొర రేషన్‌కార్డుల జారీపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

*చొప్పదండి,జనవరి 18 (ప్రజాజ్యోతి):*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న అల్పాదాయ వర్గాల వారికి అరకొరగా కేవలం 25 శాతం మందికి మాత్రమే రేషన్‌కార్డులు జారీ చేసి చేతులు దులుపుకోవడం పట్ల బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో రేషన్ కార్డు దరఖాస్తుదారులు గ్రామ పెద్దలు, బీజేపీ నాయకులతో కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పంపమని వినతి పత్రం అందచేశారు.రాగంపేట గ్రామంలో 290 మంది దరఖాస్తు చేస్తే 69 మందికి మాత్రం వచ్చాయని చెబుతూ మిగిలినవారికి ప్రభుత్వ అధికారులు మొండి చేయి చూపిస్తున్నారని అన్నారు. చొప్పదండి మండలములో మూడువేల మంది రేషన్ కార్డు ల కొరకు దరఖాస్తు చేస్తే 790 మంది తో జాబితా విడుదల చేసిమమ అనిపించారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం పదేళ్లుగా రేషన్ కార్డు లు జారీ చేయలేదని విమర్శిస్తున్న స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.అల్పాదాయ వర్గాలు అందరికీ రేషన్ కార్డులు అందచేస్తారని భావించామని కానీరేవంత్ రెడ్డి పాలన రేషన్ కార్డులు ఇవ్వలేని పాలన గా తయారయ్యిందని ఎద్దేవా చేసారు.అత్యంతధనిక రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో 20% కుటుంబాలు రేషన్ కార్డు సమస్యలతో సతమతమవడం రాష్ట్రంలో కొనసాగుతున్న అసమర్థ పాలనకు తార్కాణమని పేర్కొన్నారు. రేషన్ కార్డు లేకపోవడంతో విద్యార్థుల స్కాలర్‌షిప్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ప్రధాన మంత్రి ఆయుష్మాన్ యోజన లాంటి పథకాలు కూడా వర్తించే పరిస్థితి ఉండదని అన్నారు.కార్యక్రమంలో రేషన్ కార్డు దరఖాస్తుదారులుపాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయడం సిగ్గుచేటు

### రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

*గోదావరిఖని, జనవరి 18,(ప్రజాజ్యోతి)*



చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఇంటిపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడంసిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ మండి పడ్డారు.శనివారంగోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే దాడులు చేయడం,కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.కాంగ్రెస్ నాయకులు రాజకీయలను భ్రష్టు పట్టిస్తున్నరన్నారు.రైతులకు కేసీఆర్ ప్రభుత్వం ప్రతి ఎకరాకు నీరందించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అందించాలని ప్రశ్నిస్తే దాడులకు పాల్పడుతున్నారని వాపోయారు.ఇది సరైన విధానం కాదన్నారు. తాము కేసులకు,బెదిరిపులకు భయపడేది లేదని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు దాడికి ప్రోత్సహించిన ఎమ్మెల్యే లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విలేఖరుల ఈ సమావేశంలో నాయకులు మారుతి,కుమ్మరి శ్రీనివాస్,అచ్చే వేణు,నీరటి శ్రీనివాస్,రాకం దామోదర్,తిమోతి,జక్కుల తిరుపతి,నీరటీ శ్రీనివాస్,సట్టు శ్రీనివాస్,ఇరుగురాళ్ల శ్రావన్ కిరన్ జీ,వెంకన్న,కర్రి ఓదేలు,ఆవునూరి వెంకటేష్,రామరాజు పాల్గొన్నారు.

# ఈ నెల 21న హైదరాబాద్ లో లెనిన్ శత వర్ధంతిసభ

## సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కరీంనగర్ కార్యదర్శి జూపాక




**గోదావరిఖని, జనవరి 18 (ప్రజాజ్యోతి)**

హైదరాబాద్ లో ఈ నెల 21న మార్క్సిస్ట్ నేతలెనిన్ శత వర్ధంతిసభ నిర్వహించ నున్నట్లుసీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కరీంనగర్ కార్యదర్శి జూపాక శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. శనివారం గోదావరిఖని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్మాట్లాడుతూ మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ శత వర్ధంతి పురస్కరించుకొని ప్రపంచ విప్లవ ఉద్యమ చరిత్రలను,లెనిన్ రచనలు అధ్యయనం చేయాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పాసింజ ప్రమాదాన్నిఅధ్యయనం చేసిప్రజలను విప్లవ ఉద్యమానికి సన్నద్ధులు చేయాలని కోరారు.ఈ నెల 21న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాద్ సుందరయ్యవిజ్ఞానకేంద్రంలోసిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.మార్క్సిస్టు మహోపాధ్యాయులలో ఒకరైన లెనిన్ అమరుడై వంద సంవత్సరాలు గడుస్తుందని,సంవత్సరకాలం పాటు సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆయన కృషిని తెలుపాలని,రచనలను అధ్యయనం చేయాలని,ఇందుకోసం సభలు,సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల రంగయ్యప్రారంభోపన్యాసం చేస్తారని,ప్రస్తుతపరిస్థితులలో లెనినిజం ప్రాధాన్యత అంశంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ ప్రసంగిస్తారని,పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.రమ అధ్యక్షతవహిస్తారని,రష్యాలో పెట్టుబడిదారీ విధానాభివృద్ధి అనే అంశంపై పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్ ప్రసంగిస్తారని,పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. కృష్ణ అధ్యక్షతన పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశే సామ్రాజ్యవాదం అనే అంశంపై వీక్షణం పత్రిక సంపాదకులు వేణుగోపాల్ సంగిస్తారని,పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎస్ఎల్ పద్మ అధ్యక్షతన అతివాద కమ్యూనిజం ఒక బాలారిష్టం అనే అంశంపై జి.భార్గవ సోషలిస్టు ఇనిషియేటివ్ కేంద్ర నాయకులు జి.భార్గవ్ ప్రసంగిస్తారని,పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.కృష్ణ అధ్యక్షతన రష్యన్ విప్లవద్యమంలో సాహిత్యం అనేఅంశంపైప్రముఖరచయితసతీష్ చందర్ ప్రసంగిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ నాయకులు తోకల రమేష్,ఆడ శంకర్,గుమ్మడి వెంకన్న, పెండ్యాల రమేష్,గూడూరు వైకుంఠం,మార్తా రామన్న,గొల్లపల్లి చంద్రన్న,గూడూరు వైకుంఠం,కోడిపుంజుల లక్ష్మి ,రాయమల్లు,తిగుట్ల రాములు,తూల శంకర్ పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షకు 5064 మంది హాజరు

**చొప్పదండి, జనవరి 18 (ప్రజా జ్యోతి):**



నవోదయ ప్రవేశ పరీక్షకు మొత్తం 6806 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా పరీక్షకు మాత్రం 5064 మంది విద్యార్థులు హాజరయ్యారు. 1742 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరిగిన పరీక్షకు 34 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పరీక్ష కేంద్రాలను నవోదయ ప్రిన్సిపాల్ పి. మంగతాయారు పర్యవేక్షించారు. ధర్మపురి కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరు తెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని, ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, తదితర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నాటు సారాయి తయారు చేసినా అమ్మకాలు జరిపినా కేసులు నమోదు చేస్తాం

## ఎక్సైజ్ సిఐ: సంతోష్ రెడ్డి

**కొడకండ్ల / జనగామ, జనవరి 18 (ప్రజాజ్యోతి):**



ఎవరైనా నాటు సారాయి తయారుచేసిన, అమ్మకాలు జరిపినా కేసులు నమోదు చేస్తామని పాలకుర్తి ఎక్సైజ్ సిఐ బి. సంతోష్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం కొడకండ్ల పోలీసులు, పాలకుర్తి ఎక్సైజ్ పోలీసులు మండలంలోని జీబీ తండాలో సంయుక్తంగా నాటు సారాయి తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి 250 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయటంతో పాటు, 10 కిలోల బెల్లాన్ని సీజ్ చేసి ఆరుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ తెలిపారు. ముగ్గురు వ్యక్తులను కొడకండ్ల తహసిల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ సంతోష్‌రెడ్డి, ఎస్ఐ పద్మ, సివిల్ ఎస్సై ఎన్ రాజు, కొడకండ్ల ఎస్ఐ రాజు, ఏఎస్ఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**కొడకండ్ల / జనగామ, జనవరి 18 (ప్రజాజ్యోతి):**




కొడకండ్ల మండలంలోని నర్సింగాపురం గ్రామానికి చెందిన దండెంపెల్లి స్వరూప, దడంపెల్లి అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం మండల కాంగ్రెస్ నాయకులు వారింటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మనోధైర్యం కల్పించి వారి కుటుంబానికి, పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందే యాకయ్య వారి కుటుంబానికి, 1 క్వింటా బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూనెముంతల సోమనరసయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు కప్పల రంగయ్య, కొడకండ్ల టౌన్ అధ్యక్షుడు మసురం రవీందర్, ఏఎంసి డైరెక్టర్ బత్తుల వెంకన్న, సీనియర్ నాయకులు పనస శ్రీనివాస్, మార్గం రవీందర్, రాయపురం ఉప్పలయ్య, గొల్లపెల్లి దేవేందర్, అందే చంద్రయ్య, నాయిని కనకయ్య, అందే రవికుమార్, అంథే యాకయ్య, ఈదుల వెంకన్న, అందే రఘుపతి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠధామం పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, జనవరి 18 (ప్రజాజ్యోతి):**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జ మ్మికుంట లోని వైకుంఠధామం లో చేస్తున్న వివిధ అభివృద్ధి పనులను శనివారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు పరిశీలించారు.. .అనంతరం పెద్దంపల్లికి వెళ్లే మూల మలుపు వద్ద రోడ్డుకి ఇరువైపుల చెట్లు పెరిగి ప్రయాణికులకు వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలుసుకొని దగ్గరుండి రోడ్డు కన్పించేలా చెట్ల పరిసరాలను తొలగించారు. .ఈ కార్యక్రమంలోజమ్మికుంట మున్సిపల్ ఛైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు తోపాటు స్థానిక కౌన్సిలరూల్ దయ్యాల శ్రీనివాస్ ,కౌన్సిలర్ గాజుల భాస్కర్ మాజీ ఎం పీ పి మమతా-దుర్గాప్రసాద్ ,పర్లపల్లి రమేశ్ ,నిమ్మల శంకర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

# ఎన్.టి.ఆర్ కి నివాళి అర్పించిన మాజీ మంత్రివర్యులు



**జగిత్యాల బ్యూరో జనవరి 18 ప్రజా జ్యోతి:**

"నందమూరి తారక రామారావు" వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రివర్యులు "జి.రాజేశం గౌడ్" తో పాటు మాజీ శాసనమండలి సభ్యులు ★ "సుధాకర్ రెడ్డి" హైదరాబాద్ లోని ఎన్.టి.ఆర్ ఘాట్ వద్ద ఆయనకు ఘన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం మాజీ మంత్రివర్యులు "జి.రాజేశం గౌడ్" "ఎన్.టి.ఆర్" నన్ను అత్యంత చిన్న వయసులో టిడిపి జిల్లా అధ్యక్షుడు బాధ్యతలు ఇవ్వడంతో పాటు , నన్ను మంత్రి బాధ్యతలు కూడా అప్ప చెప్పడం జరిగింది అని మాజీ మంత్రివర్యులు గుర్తుచేయడం జరిగింది.

# దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన లో పాల్గొనే విద్యార్థులకు అభినందన



**జగిత్యాల బ్యూరో జనవరి 18 ప్రజా జ్యోతి:**

జగిత్యాల నుండి రాష్ట్ర స్థాయి సైన్స్ ఫైర్ లో ఎంపికై,ఈ నెల 21 నుండి 25 వరకు పుదుచ్చేరి లో జరగనున్న దక్షిణభారత వైజ్ఞానిక ప్రదర్శన లో పాల్గొన డానికి వెళుతున్న జిల్లా పరిషద్ బాలికల ఉన్నత పాఠశాల ,మెట్ పల్లి కి చెందిన వర్షిత ,వాగ్దేవి ,మౌంట్ కార్మెల్ ఉన్నత పాఠశాల ,జగిత్యాల విద్యార్థి మనిదీప్ ,టీచర్ అభయరాజ్ మరియు గైడ్ టీచర్లు సతీష్,నవీన్ లను అభినందించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో మీ ప్రదర్శన ఉండాలని ప్రోత్సహించి సన్మానించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి కె రాము గారు, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, మెట్ పల్లి ప్రధానోపాధ్యాయులు కనకతార,మౌంట్ కార్మెల్ ఉన్నత పాఠశాల సిస్టర్ జ్యోతిస్ మరియు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు విద్యార్థి ఎంపిక

**చొప్పదండి, జనవరి 18 (ప్రజా జ్యోతి):**



ఈనెల 20వ తేదీ నుండి ఖమ్మం లో జరిగే ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు చొప్పదండి జడ్పీ హెచ్ఎస్ (బాలురు) విద్యార్థి పిట్టల అక్షయ ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురొజు కృష్ణ తెలిపారు. జగిత్యాలలో గత నవంబర్లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ సెలక్షన్ లో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి కరీంనగర్ ఉమ్మడి జిల్లా జట్టు కు ఎంపికయ్యిందని తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలో పాల్గొనే అక్షయను, శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కే. కృష్ణ లను ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందించారు. అమ్మాయిలు ఎక్కువగా క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు ఈ విద్యార్థిని అభినందించారు.

# నేడు వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

## వాసవి క్లబ్ అధ్యక్షుడుగా అయితు రమేష్




**జమ్మికుంట, జనవరి 18 (ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం గీతా మందిర్ కళ్యాణమండపం లో నేడు ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ కుటుంబ సభ్యులందరూ కూడా సమయపాలన పాటించి సమావేశాన్ని విజయవంతం చేయాలని వాసవి క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు అయితు రమేష్, గుడివాడ వెంకట సతీష్‌లు కోరారు. ఆదివారం నిర్వహించే ఈ సభకు ముఖ్య అతిథులుగా అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణికుంట్ల శ్రీనివాస్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్ ఇల్లందుల కిషోర్ జిల్లా గవర్నర్ హాజరవుతారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రతి వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తమ కుటుంబ సభ్యులతో హజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు జడ్పీలు ఆర్పీలు మాజీ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు రానున్నట్లు వారు తెలిపారు

# పొలిటికల్ జట్టు పై ప్రెస్ టీం విజయం





**– 50 పరుగుల తేడాతో ప్రెస్ జట్టు గెలుపు**

**– ఉత్కంఠగా సాగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్**

**రామగిరి, జనవరి (ప్రజాజ్యోతి ):**

ఉత్కంఠ భరితంగా సాగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో పొలిటికల్ జట్టుపై రామగిరి పాత్రికేయుల టీం 50 పరుగుల తేడాతో విజయం సాధించింది. శనివారం ఉదయం సెంటినరి కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీను బాబు పాల్గొని ఆడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తోలుతా టాస్ గెలిచిన పొలిటికల్ టీం ఫిల్డింగ్ నీ ఎంచుకోగా, ఓపెనింగ్ నుండి పాత్రికేయులా టీం పరుగుల వరదను పారించి, పొలిటికల్ టీం ఫీల్డర్లను పరుగులు పెట్టించారు. పాత్రికేయుల టీం మొత్తం 10 ఓవర్‌లకు గాను 3 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేయగా, తదుపరి బ్యాటింగ్ను ఆరంభించిన పొలిటికల్ టీం 10 ఓవర్లకు 7 వికెట్లు నష్టపోయి 66 పరుగులు తీశారు. బౌలింగ్లో పాత్రికేయల జట్టుకు చెందిన నేరెళ్ల ప్రదీప్ నాలుగు వికెట్లు తీయాగ, మ్యాచ్ లో 56 పరుగులు తీసిన గాజు రఘుపతి మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు. గెలుపొందిన పాత్రికేయుల జట్టు క్రీడాకారులను ఈ సందర్భంగా దుద్దిళ్ళ శ్రీనుబాబు అభినందించారు.

# అక్రమంగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

### తహశీల్దార్ కి వినతి పత్రం అందజేసిన దళితులు

**జమ్మికుంట, జనవరి 18, (ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట మండలంలోని కొరపల్లి, వెంకటేశ్వర్లపల్లి గ్రామాలలో పేద దళితుల భూములను అక్రమంగా సాదాబైనామా ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న బోయిని సమ్మయ్య అనే వ్యక్తి పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని జమ్మికుంట తహశీల్దార్ రమేష్ బాబుకి బాధితులు మాజీ సర్పంచ్ బోయిని రాజు కుమార్ ఆధ్వర్యంలో పిర్యాదు చేశారు.. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం బోయిని సమ్మయ్య అనే వ్యక్తి కోరపల్లి వెంకటేశ్వరపల్లి గ్రామంలోని పేద దళితుల భూమి అన్యాయంగా అక్రమంగా సాధాబాయినామా ధరణి వచ్చిన క్రమంలో 13 బి లు సృష్టించి దాదాపు 20 నుండి 30 ఎకరాల భూమిని 20 సంవత్సరాలు నుండి ఇదే పనిగా పెట్టుకొని పేదల భూములను వారి తెలియకుండా అక్రమ పట్టాల ద్వారా రైతుబంధు పొందుతూ ఇదే భూములను రియల్ ఎస్టేట్ లో వ్యాపారులకు అమ్మే పనిగా పెట్టుకొని పేద దళితులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు.. దళితులు కాయ కష్టం చేసి గతంలో దొరలు భూస్వాముల దగ్గర నుండి కొనుగోలు చేసి వీళ్ళు పట్టా ఎలా చేసుకోవాలో తెలియక కేవలం భూమి పై పంట పండించుకొని జీవనం కొనసాగిస్తున్నామని, కానీ సమ్మయ్య తెలివిగా అధికారులను మచ్చిక చేసుకుని గతంలో ఏవైతే వ్యవసాయ భూములు ఆన్లైన్ కాకుండా పట్టాలు కాకుండా ఉన్నాయో వాటినే తన పనిగా పెట్టుకొని అనేక చోట్ల భూములను తన పై, తన కుటుంబ సభ్యుల పై అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకొని ఇట్టి భూములను చేతులు మారుస్తూ వ్యవహరిస్తున్నాడని వీటిపై విచారణ జరిపి అతని పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు..

